ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

● ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, మే 24: పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు. శనివారం దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల ఉపాధ్యాయులకు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. అనంతరం రిసోర్స్‌పర్సన్లను ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ లావూరి బాలు, రిసోర్స్ పర్సన్లు మక్కాల్‌అలీ, గులాం అహ్మద్, అంబటి శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, సైదిరెడ్డి, సాగరయ్య, తులసీరామ్, రఘు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో కనగల్ మండలం ముందంజ

● డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

నల్లగొండ సిటీ, మే 24 : జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో కనగల్ మండలం ముందంజలో ఉందని డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం కనగల్ మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన మహిళా సమాఖ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఇప్పటి వరకు 2.10లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా అత్యధికంగా కనగల్ మండలం నుంచి 54,930 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం సంతోషకరమన్నారు. మహిళాలకు ఉపాధి, గ్రామ సంఘాలకు ఆదాయం, రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వం ఐకేపీ ద్వారా ధాన్యం కొనుగోలు చేసే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో ఏపీఎంలు, సీసీలు, వీఓఏలు, గ్రామ సంఘాలు చేసిన కృషి ఎంతో ఉందన్నారు. బ్యాంకు లింకేజీ విషయంలోనూ మండలంలో అత్యధిక రుణాలు అందించినట్లు తెలిపారు. మండలంలోని 42 ప్రభుత్వ పాఠశాలల్లోని 2,610 మంది విద్యార్థులకు స్కూల్ యూనిఫాం కుట్టే పనిని మహిళా సంఘాలకు అప్పగించినట్లు చెప్పారు. శ్రీనిధి రుణాల వసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వీఓఏలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఏపీఎం సంకుహరి, సంఘం అధ్యక్షులు రాయల రాజేశ్వరి, కార్యదర్శి గీత, కోశాధికారి సుచిత్ర, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా

● ఎంపీడీఓ విజయ్‌భాస్కర్


దుకాణాదారులకు నోటీసులు అందిస్తున్న ఎంపీడీఓ విజయ్‌భాస్కర్

మునుగోడు, మే 24: రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారికి జరిమానా విధిస్తామని ఎంపీడీఓ విజయ్‌భాస్కర్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని దుకాణాదారులకు అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ వాహనాలు వచ్చినప్పుడు తడి, పొడి చెత్తను వేర్వేగా సిబ్బందికి అందించాలని సూచించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను నిషేధించామని, నిబంధనలు అతిక్రమించిన వారిపైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మునుగోడును పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ స్వరూపారాణి, గ్రామ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, గ్రామపంచాయతి సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలని వినతి


డీఏఓకు వినతిపత్రం అందిస్తున్న సేవాలాల్ సేన నాయకులు

మిర్యాలగూడ, మే 24: పట్టణంలోని సాగర్‌రోడ్డులో ట్రాఫిక్ ఆంక్షల పేరుతో వీధి వ్యాపారులను అక్కడి నుంచి వెళ్లగొట్టడం సరికాదని, వారికి ప్రభుత్వం ఉపాధి కల్పించి ఆదుకోవాలని సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షుడు ధనావత్ ప్రకాశ్‌నాయక్ కోరారు. శనివారం సబ్‌కలెక్టర్ కార్యాలయ డీఏఓ శ్రీనివాస్‌శర్మకు ఈ మేరకు వినతిపత్రం అందించారు. మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు వీధి వ్యాపారులపై దౌర్జన్యం చేయడాన్ని నిలిపివేయాలన్నారు. ప్రభుత్వం వారికి ప్రత్యామ్నాయ మార్గాలను చూపించి, రాజీవ్ యువ వికాసం కింద కుటుంబానికి రూ.4లక్షల సబ్సిడీ రుణం అందించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించిన వారిలో సచిన్‌నాయక్, రాందాస్ నాయక్, బాబు, సురేశ్, గిరి, వెంకటేశ్, లింగానాయక్, దినేశ్ ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

హాలియా, మే 24 : హాలియాలోని నాగార్జున ఉన్నత పాఠశాల (న్యూ కిడ్స్ స్కూల్)లో శనివారం 2000-2001 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాపిరెడ్డి, లింగారెడ్డి, కోటిరెడ్డి, మోహన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సునీత, హైమద్‌అలీ, కరీం, పూర్వ విద్యార్థులు చంద్రశేఖర్, నారాయణరావు, వెంకట్‌రెడ్డి, సంతోష్, విజయలక్ష్మి, అనిత, రమాదేవి, ఉషా పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

PLOT FOR SALE
★సాగర్ రోడ్‌లోగల రెయిన్‌బో వెంచర్ ఫేస్-2 నందు 300 చ॥గల తూర్పు ఫేస్ ప్లాట్ అమ్మబడును. గజం: 5,500/- రూ.లు. సంప్ర॥ 9885650635, 6281714883.
NT-329532

PLOT FOR SALE
★హయత్ నగర్, కుంట్లూర్ 200 గ॥, పసుమాముల 300 గ॥, లస్కర్‌గూడ 200 గ॥ ప్లాట్లు అమ్మకానికి కలవు (నో బ్రోకర్స్). 9390189907.
NT-331095

HOUSE FOR SALE
★Property Old House for Sale at A.P.H.B. Colony, Bhuvanagiri.Contact: 9052230055, 9052757711.
NT-342965

FINANCE
★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

WANTED
★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

ఎస్సీ హాస్టల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.!

● పీహెచ్‌సీలో అగ్నిప్రమాదంతో కాలిపోయిన సామగ్రి, మందులు
● పూర్తికాని కొత్త భవన నిర్మాణం
● తాత్కాలిక భవనంలో ఓపీ సేవలు అందిస్తున్న వైద్యులు

హాస్టల్‌లో పేషెంట్లకు సేవలందిస్తున్న వైద్యాధికారి డాక్టర్ అరవింద్

నిడమనూరు, మే 24 : మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో తాత్కాలికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు సేవలందిస్తున్నారు. ఈ నెల 18న తెల్లవారు జామున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగి సామగ్రి, మందులు, బెడ్లు, రిఫ్రిజిరేటర్లు దగ్ధమయ్యాయి. దాంతో భవనం లోపల సిబ్బంది విధులు నిర్వహించే పరిస్థితి లేక పోవడంతో పీహెచ్‌సీ ఆవరణలో చెట్ల కింద అవుట్ పేషంట్లకు సేవలందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహంలో తాత్కాలికంగా పీహెచ్‌సీని మార్చి ప్రజలకు సేవలందిస్తున్నారు. కొత్త భవనం ప్రారంభమయ్యే వరకు రోగుల ఇబ్బందుల దృష్ట్యా వసతి గృహంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పీహెచ్‌సీలో సేవలందిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ అరవింద్ తెలిపారు.

కొత్త భవనం ప్రారంభం ఎప్పుడో.?

నిడమనూరు మండల కేంద్రంలో రూ.1.56 కోట్లతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణం పూర్తి చేసుకుంది. గత ప్రభుత్వ హయాంలోనే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా మూడేండ్లుగా పనులు కొనసాగాయి. అయితే ఇటీవల జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పలు మార్లు భవనాన్ని పరిశీలించి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తాజాగా పాత పీహెచ్‌సీ భవనంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న నేపథ్యంలో భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్‌తో పాటు స్థానిక ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి సైతం ఆదేశించారు. దాంతో కాంట్రాక్టర్, అధికారులు భవన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నారు. అయితే భవనం లోపల ఇంకా కొన్ని పనులు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. ఈ విషయమై డీఈ తిరుపతయ్య వివరణ కోరగా పీహెచ్‌సీ భవనం పనులు పూర్తయినట్లు తెలిపారు. ఉన్నతాధికారుల అనుమతితో ఎమ్మెల్యే సూచన మేరకు భవనం ప్రారంభానికి తేదీని నిర్ణయిస్తామని పేర్కొన్నారు.

అదుపు తప్పి ధాన్యం లారీ బోల్తా

నీలగిరి, మే 24 : ధాన్యం లోడ్‌తో వెళ్తున్న లారీ శనివారం నల్లగొండ పట్టణ శివారులో అదుపు తప్పి బోల్తా పడింది. జిల్లాలోని పలు ఐకేపీ కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని అధికారులు లారీల్లో రైస్‌మిల్లులకు పంపించారు. మిల్లులకు కేటాయించిన కోటా పూర్తవడంతో కొనుగోలు కేంద్రాల్లో ఇంకా ఉన్న ధాన్యాన్ని గోదాముల్లో నిల్వ చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా జిల్లాలోని పలు ఐకేపీ కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆర్జాలబావిలోని గిడ్డంగుల సంస్థలో నిల్వ చేసేందుకు లారీల్లో తరలిస్తున్నారు. ఈ క్రమంలో సుమారు వెయ్యి బస్తాల లోడ్‌తో గోదాం వద్దకు బయల్దేరిన లారీ పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఎదురుగా వస్తున్న మరో లారీని తప్పించే క్రమంలో రోడ్డు దిగడంతో బ్యాలెన్స్ తప్పి బోల్తా పడింది. దాంతో పాలిటెక్నిక్ పహారీ కూలిపోయింది. లారీ డ్రైవర్ క్యాబిన్‌లో చిక్కుపోవడంతో తోటి డ్రైవర్లు, అక్కడి హమాలీలు లారీ అద్దాలు పగులగొట్టి అతడిని రక్షించారు. లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

మిర్యాలగూడ మున్సిపాలిటీలో వంద రోజుల ప్రణాళిక

మిర్యాలగూడటౌన్, మే 24: మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వంద రోజుల ప్రణాళిక రూపొందించినట్లు మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ తెలిపారు.శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణాభివృద్ధి, ప్రగతి, పరిశుభ్రతపై తెలంగాణ ఆవర్భావదినోత్సవం రోజైన జూన్ 2 నుంచి 100 రోజుల యాక్షన్‌ప్లాన్ అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. మొక్కలు నాటడం, నర్సరీల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్లమ్ ఏరియాల్లో పర్యటించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తామన్నారు. వైద్యారోగ్యశాఖ సహకారంతో ఆరోగ్యశిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. అమృత్ నిధులతో పబ్లిక్ హెల్త్ శాఖ పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామన్నారు. ఆస్తి, నీటి, వాణిజ్య పన్నుల వసూళ్లపై సమీక్షలు కూడా ఉంటాయన్నారు. మెప్మా ఆధ్వర్యంలో వీధి వ్యాపారులు, మహిళా సంఘాలకు అర్హత మేరకు రుణాలు అందిస్తామన్నారు. సమావేశంలో అధికారులు అంజయ్య, వెంకటరమణ పాల్గొన్నారు.

గ్రూప్ -2 ఉద్యోగానికి ఎంపికైన మల్లాపురం వాసి

హరిబాబు

పెద్దఅడిశర్లపల్లి, మే 24 : మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన నారయణదాసు హరిబాబు గ్రూప్ -2 ఉద్యోగానికి ఎంపికయ్యాడు. గ్రామానికి చెందిన నారయణదాసు శ్రీనయ్య కుమారుడైన హరిబాబు ఉస్మానియాలో ఎమ్మెస్సీ, ఎల్ఎల్‌బీ పూర్తి చేసి గ్రూప్-2 పోటీలకు సిద్ధమయ్యాడు. ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో గ్రూప్-2 ఉద్యోగానికి ఎంపికయ్యాడు. హరిబాబును శనివారం పలువురు గ్రామస్తులు అభినందించారు.

చేయూత పింఛన్లపై అవగాహన సదస్సు

కొండమల్లేపల్లి, మే 24 : మండల కేంద్రంలోని సాగర్‌రోడ్డులో గల ఫంక్షన్ హాల్లో డివిజన్ స్థాయిలోఎంపీడీఓ, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులకు చేయూత పింఛన్లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పింఛన్ లబ్దిదారులు మృతి చెందితే వారి వివరాలను, వేలి ముద్రలు వేయలేని వారి పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. వరుసగా మూడు నెలలు పింఛన్ తీసుకోనట్లయితే వారి పేర్లు రద్దవుతాయని తెలిపారు. సమావేశంలో ఆర్డీఓ రమాణారెడ్డి, డీపీఓ వెంకటయ్య, పీడీపీఎం మోహన్‌రెడ్డి, డివిజన్ స్థాయి మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

వెంకన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

తిప్పర్తి, మే 24: మండలంలోని సర్వారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త తగుళ్ల వెంకన్న ఇటీవల మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి దగా శనివారం గ్రామానికి వెళ్లి వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 20వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకన్న కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు తగుళ్ల శ్రీను, ఆర్ఎస్ఎల్ఎన్ శర్మ, లొడంగి గోవర్ధన్‌యాదవ్, కందుల లక్ష్మయ్య, సిరిగిరి వెంకట్‌రెడ్డి, వనపర్తి నాగేశ్వర్‌రావు, బోనగిరి దేవేందర్, గ్రామస్తులు ఉన్నారు.

29న సీపీఐ మునుగోడు మండల మహాసభ

సమావేశంలో మాట్లాడుతున్న గురజ రామచంద్రం

మునుగోడు, మే 24 : ఈ నెల 29న మండలంలోని సింగారం గ్రామంలో జరిగే సీపీఐ మండల మహాసభను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గురజ రామచం ద్రం పిలుపునిచ్చారు. శనివారం మండలం కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అధికారులు న్యాయబద్ధంగా వ్యహరించాలని, అర్హులను ఎంపిక చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, నాయకులు గోస్కొండ లింగయ్య, బండమీద యాదయ్య, దుబ్బ వెంకన్న, ఈదులకంటి కైలాశ్‌గౌడ్, బైరగొండ వెంకన్న, జినుకుంట్ల నరిసింహ, బొల్గూరి ఎల్లయ్య, ముత్తయ్య, ఎండీ జాని పాల్గొన్నారు.

బస్తాకు రూ.2 ఇస్తేనే ధాన్యాన్ని తీసుకెళ్తా అంటున్నరు

సామాజిక మాధ్యమాల్లో రైతు వీడియో వైరల్

రైతు ముత్తయ్య

శాలిగౌరారం, మే 24 : కొనుగోలు కేంద్రంలో కాంటా వేసిన ధాన్యం బస్తాలను మిల్లుకు తరలించేందుకు లారీ డ్రైవర్లు బస్తాకు రూ.2 డిమాండ్ చేస్తున్నారని, ఇవ్వకుంటే ధాన్యం తీసుకెళ్లకుండా లారీ వెళ్లిపోయిందని మండలంలోని గురజాల గ్రామానికి చెందిన రైతు ముత్తయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మేరకు రైతుకు చెందిన వీడియో శనివారం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు పడుతున్న ఇబ్బందులు ఈ వీడియోతో వెలుగులోకి వచ్చింది. గురజాల ఐకేపీ కొనుగోలు కేంద్రంలో నెల రోజులుగా ధాన్యం కొనుగోలు చేస్తున్నారని, కేంద్రం నిర్వాహకులు ధాన్యం తూకం వేసి ఎగుమతి చేసేందుకు లారీల కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలో సుమారు వేయి బస్తాలు ఉన్నాయని, లారీల డ్రైవర్లు డబ్బులు డిమాండ్ చేస్తుండడంతో బస్తాలు ఎగుమతి కాక, వర్షాలకు ధాన్యం తడువడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. రైతులకు ఉపయోగపడని సంఘం, ప్రభుత్వం ఎందుకని ఆయన ప్రశ్నించాడు. తాము పచ్చి ఒడ్లు అమ్ముకుంటే లాభం వచ్చేదని, ప్రభుత్వ మాటలు నమ్మి కొనుగోలు కేంద్రానికి తెచ్చామని, తమను ఆదుకోవాలని అధికారులను కోరాడు.

స్నేహితుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల సాయం

ఆర్థికసాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

నార్కట్‌పల్లి, మే 24: మండలంలోని నెమ్మాని గ్రామానికి చెందిన కంచోజు వెంకటాచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెం దాడు. విషయం తెలుసుకున్న అతడి స్నేహితులు (గ్రామ జడ్పీహెచ్ ఎస్‌లో 1998-99 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు) శనివారం వెంకటాచారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.30 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సుధాకర్, రామచంద్రం, కవిత, పద్మ, పురుశోత్తం, మదనాచారి పాల్గొన్నారు.

మాజీ జడ్పీటీసీ ఆర్థిక సాయం

మండల కేంద్రంలోని వైఎస్ఆర్ కాలనీకి చెందిన పొట్టేటి రాములు అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ వారి ఇంటికి వెళ్లి రాములు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందించారు. దాంతో పాటు మేడబోయిన నాగరాజు భార్య నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను మాజీ జడ్పీటీసీ పరామర్శించి రూ.5వేలు అందించారు.

రామగిరి-గురజాల రోడ్డుపై గుంతల పూడ్చివేత

రోడ్డుపై ఉన్న గుంతల్లో మొరం పోయిస్తున్న రామకృష్ణగౌడ్

శాలిగౌరారం, మే 24 : మండలంలోని రామగిరి నుంచి గురజాల వరకు ఉన్న రోడ్డు గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గుంతలను పూడ్చాలని సంబంధిత అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. దాంతో ప్రజల ఇబ్బందులు తీర్చేందుకు చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణగౌడ్ స్పందించి శనివారం సొంత ఖర్చులతో రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చి వేయించారు. రూ.50వేలు ఖర్చుతో నాలుగు కిలోమీటర్ల మేర రోడ్డుపై ఉన్న గుంతల్లో మొరం పోయించి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారులు బుడిగె శ్రీనివాస్, సభ్యులు దునక వెంకన్న, దామెర్ల శ్రీనివాస్, నిమ్మల వీరస్వామి ఉన్నారు.

డిసెంబర్ నాటికి అయిటిపాముల లిఫ్ట్ పనులు పూర్తి

భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

లిఫ్టు పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుంటున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కట్టంగూర్, మే 24 : డిసెంబర్ నాటికి అయిటిపాముల లిఫ్ట్ పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అయిటిపాములలోని బ్రహ్మదేవర చెర్వు వద్ద రూ.101కోట్లతో చేపట్టిన లిఫ్ట్ పనులను ఆయన పరిశీలించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లిఫ్ట్ పనులు పూర్తయితే నకిరేకల్ నియోజకవర్గంలోని కట్టంగూర్, నకిరేక్, తుంగతుర్తి నియోజకవర్గంలోని శాలిగౌరారం మండలాలల్లో 8వేల ఎకరాల ఆయకట్టు సాగునీరు అందుతుందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని గందమల్ల రిజర్వాయర్‌తో పాటు బునాది, పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వ పనులకు ప్రభుత్వం రూ. 500 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించిందన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం వెళ్తున్న 44 కిలో మీటర్ల భూమిని ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ సర్వే కోసం డెన్మార్క్ నుంచి హెలికాప్టర్ తెప్పించనున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఆర్డీఓ యారాల అశోక్‌రెడ్డి, ఐబీ ఈఈ అజయ్‌కుమార్, మారం శ్రీనివాస్, ఏఈఈ రాజశేఖర్‌రెడ్డి, తాసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

విశ్రాంత సైనికులను సన్మానిస్తున్న డీఈఓ భిక్షపతి

ఉపాధ్యాయులు విద్యార్థులను దేశభక్తులుగా తీర్చిదిద్దాలి

● డీఈఓ భిక్షపతి

రామగిరి, మే 24: విద్యార్థులను దేశభక్తులుగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని డీఈఓ బొల్లారం భిక్షపతి అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణ ముగింపు కార్యక్రమం జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆల్ఫోన్స్ హైస్కూల్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత సైనికులైన వెంకటాచారి, కేశవులు, భాస్కర్‌రెడ్డి, రామచంద్రయ్య, షేక్ ఇమాముద్దీన్, భిక్షంరెడ్డిని ఆయన ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో తాము ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి ఆర్.రామచంద్రయ్య, కోర్సు డైరెక్టర్ అరుణశ్రీ, పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు డీవీఎస్ ఫణికుమార్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బక్కా శ్రీనివాసాచారి, రిసోర్స్‌పర్సన్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీల అమలు కోసం ఉద్యమించాలి

సీపీఎం కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, మే 24: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి పార్టీ శ్రేణులకు కోరారు. శనివారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, గృహలక్ష్మి కింద మహిళలకు ఆర్థిక సాయం, వంట గ్యాస్‌పై రూ.500 సబ్సిడీని అమలు చేయాలన్నారు. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంపై శ్రద్ధ పెట్టకుండా అందాల పోటీల పేరిట కోట్లు ఖర్చు చేస్తుందని విమర్శించారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్, నాయకులు మల్లు గౌతంరెడ్డి, నూకల జగదీశ్చంద్ర, సత్యనారాయణరావు, తిరుపతి రామ్మూర్తి, దేశీరాంనాయక్, కోడి రెక్క మల్లయ్య, అరుణ, పాపిరెడ్డి, కరీమున్ని సాబేగం పాల్గొన్నారు.

గురుకులాల మూసివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

● ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేశ్

మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేశ్

మర్రిగూడ, మే